## క్లుప్తంగా

### డ్రెయిన్ మరమ్మతు పనులు ప్రారంభం

**కలిదిండి:** మండలంలో ముంపునకు ప్రధాన కారణం లాల్వా డ్రెయిన్, పోతుమర్రు కాలువ మరమ్మతు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్ ) పేర్కొన్నారు. లాల్వా డ్రెయిన్‌లో గుర్రపు డెక్క తొలగింపుతోపాటు మద్వానీ గూడెం వద్ద డ్రెయిన్ మరమ్మతు పనులను శుక్రవారం ఎమ్మెల్యే డీఎన్నార్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఎంపీపీ చందన ఉమా మహేశ్వరరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీలు కూసంపూడి కనక దుర్గారాణి, కట్టా నాగలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు తిరుమాని రమేష్, ఏఎంసీ అధ్యక్షుడు పాము రవికుమార్, గుర్వాయిపాలెం సర్పంచ్ బత్తిన ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ గోదావరి సత్యనారాయణ, ఇమ్మానేని లక్ష్మణరావు, మసీముక్కల వెంకటేశ్వరరావు, పామర్తి సత్యనారాయణ, పోసిన కొండ, మంజులూరి ఏడుకొండలు, విశ్వనాథపల్లి నాగరాజు, సంగాని వెంకటరాజు, మెండ నవీన్, చందన సతీష్, పాల్గొన్నారు.

### ముంపు నీరు పోయేందుకు చర్యలు



**మొవ్వ:** మిచాంగ్ తుపాను ప్రభావంతో ముంపునకు గురైన పొలాల్లో నీటిని తొలగించేపనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. మండలంలోని పెద్దారాయుడు తోట, కోళ్లపాలెం, రాచర్లపాలెం తదితర గ్రామాల్లో డ్రైన్‌లలో నీటి పారుదలకు అనువుగా అడ్డంకులను ప్రొక్లయిన్‌తో తొలగించారు. అయినంపూడి డ్రైన్ పరిధిని కాజ శివారు మందపాలెం వద్ద తన్నేరు బోదు ద్వారా పొలాల్లోని నీటిని ప్రొక్లయిన్ సహాయంతో తొలగించారు. డ్రెయినేజీ ఏఈ రామ్‌కుమార్ పర్యవేక్షణలో పొలాల్లో నీటిని కాలువల్లోకి మళ్లించారు. గ్రామస్థాయిలో ఉపాధి పథకం కింద కూలీల సహాయంతో మైనర్ పంట బోదులను బాగుచేసి నీటి పారుదలకు కృషి చేశారు. శుక్రవారం మొవ్వ మండలంలోని 8 గ్రామాల్లో 196 మంది ఉపాధి కూలీల ద్వారా పనులు చేపట్టినట్లు ఏపీవో లక్ష్మీరెడ్డి తెలిపారు.

### కుంకుమ పూజలు

**మండవల్లి:** మండలంలోని లింగాలలో కొలువై ఉన్న గంగా విశాలాక్షి సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో కార్తికమాసం సందర్భంగా ఉత్పన్న ఏకాదశి పురస్కరించుకుని శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

### అయ్యప్పలకు అన్నప్రసాదం

**గుడివాడ టౌన్:** స్థానిక బంటుమిల్లి రోడ్‌లో శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానంలో మండల, మకర జ్యోతి మహోత్సవాలను పురస్కరించుకుని అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.మండల పూజా మహోత్సవాల్లో బాగంగాఈనెల 10న పడి పూజ మహోత్సవాలు నిర్వహిస్తామన్నారు. కేరళ తాంత్రి ఉన్ని కృష్ణన్ నంబూద్రిచే స్వామి పదునెట్టంబడి పూజా కార్యక్రమాలు ఉంటాయని అన్నసమారాధన కమిటీ సభ్యులు తాళ్ళూరి సుబ్బారావు, కొత్తా వీరయ్య తెలిపారు.

### క్రీడా పరికరాల అందజేత



**ముదినేపల్లి రూరల్:** మండలంలో ఈ నెల 15 నుంచి నిర్వహించనున్న 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలకు సంబంధించిన కిట్లను ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంపిణీ చేశారు. మండలంలోని అన్ని సచివాలయ కార్యదర్శులకు వాలీబాల్, బ్యాడ్మింటన్, షటిల్, క్రికెట్, టెన్నికాయిట్ వంటి క్రీడలకు సంబంధించిన పరికరాల కిట్లను ప్రభుత్వం తరపున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువతలో క్రీడానైపుణ్యాలను వెలికితీసేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పీ మల్లీశ్వరి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శీలం రామకృష్ణ, కో ఆప్షన్ సభ్యుడు షేక్ అల్లాభక్షు, గంటా కోటేశ్వరరావు, దివి సతీష్ పాల్గొన్నారు.

### కలిదిండికి శ్రీరామ అయోధ్య అక్షింతలు

**కలిదిండి:** అయోధ్యలో రామ మందిరం పూర్తయిన సందర్భంగా రామ జన్మ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జన జాగారణ అభినయ్ కార్యక్రమాలు చేపట్టనున్నారు. శుక్రవారం కలిదిండికి చేరుకున్న పవిత్రమైన అక్షింతలను ప్రధాన రహదారుల్లో ఊరేగింపుగా ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి పేటకలదిండి వెంకటేశ్వరస్వామి ఆలయం వద్దకు తీసుకువచ్చారు. రాముడు ఆశీర్వదించి పంపిన అక్షింతలను ప్రతి కుటుంబానికీ పంపిణీ చేస్తామన్నారు. అగ్నిహోత్రం ఆత్రేయ బాబు, పోతుమర్రు మాజీ సర్పంచ్ నంబూరి వెంకట నరసింహారాజు, ఎంపీటీసీ సభ్యులు నీలి సుమన్, బందారు వెంకటరాజు, నవీన్, పవన్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ప్రభుత్వం



బొడ్డపాడులో దెబ్బతిన్న వరిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



వాడవల్లిలో తడిసిన వరి పైరును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

- ఎమ్మెల్యేలు కైలే అనిల్‌కుమార్, డీఎన్నార్
- దెబ్బతిన్న పంటల పరిశీలన

**తోట్లవల్లూరు:** పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ రైతులకు భరోసానిచ్చారు. మిచాంగ్ తుపాను కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను శుక్రవారం ఆయన సందర్శించి రైతులను పరామర్శించారు. మండలంలోని బొడ్డపాడు, చినపులిపాక, వల్లూరుపాలెం, తోట్లవల్లూరు గ్రామాల్లో నీటి ముంపునకు గురైన వరిపొలాలు, వరిపనలు, ఆరబెట్టిన ధాన్యాన్ని అనిల్‌కుమార్ పరిశీలించారు. నష్టం వివరాలను ఎంఏవో నాగేశ్వరరావు, రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులను ఆదుకోవటానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్ని చర్యలు చేపట్టారని తెలిపారు. కల్లాల్లో ఉన్న ధాన్యం తరలింపునకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే చెప్పారు. దెబ్బతిన్న వరి పైరుకు పంట నష్టపరిహారం, బీమా అందించే అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. దెబ్బతిన్న మినుముకు సబ్సిడీ విత్తనాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. పంటనష్టపోయిన అరటి రైతులకు కూడా ప్రభుత్వ సాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

**విపత్తు వేళ విష ప్రచారమా..?**

విపత్తు వేళ రైతులను అన్ని విధాలా ఆదుకోవటానికి అవసరమైన చర్యలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటుంటే, తుపాను రావటానికే కారణం జగన్, అనిల్‌కుమార్ అంటూ టీడీపీ నాయకులు పనికి మాలిన విమర్శలు చేయటం తగదని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ అన్నారు. ప్రతిదీ ఓట్ల రాజకీయంగా పరిగణించరాదని హితవు పలికారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమన్నారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ ఆరేపల్లి శివరామకృష్ణ(రాము), పంచాయతీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ కిలారం శ్రీనివాసరావు, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, ఎంపీటీసీలు కాసరనేని అనూరాధ,మరీదు మధుబాబు, నాయకులు ఆరేపల్లి జగన్‌మోహన్‌రావు, గోపిశెట్టి ఫణికుమార్, పీఎస్ కోటేశ్వరరావు, సక్కా సత్యన్నారాయణ, కిలారం గంగాధరరావు పాల్గొన్నారు.

**నష్టపోయిన రైతులను ఆదుకుంటాం**

**ముదినేపల్లి రూరల్:** తుపాన్ వల్ల పంటలు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని వాడవల్లిలో తుపాను వల్ల నీటమునిగిన వరి పొలాలను శుక్రవారం ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. వర్షం నీటిలో ఉన్న పంట పొలాలను, పనలను రైతులు చూపించి తగిన న్యాయం చేయాలని కోరారు. తుపాను బాధితులకు ఎమ్మెల్యే డీఎన్నార్ ధైర్యం చెప్పి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ సుధాబత్తుల పద్మావతి, ఎంపీటీసీ సభ్యురాలు దూసనపూడి లక్ష్మీకుమారి, వైఎస్సార్ సీపీ నాయకులు కోమటి విష్ణువర్ధన్, బత్తిన కిషోర్, దాసరి శ్రీను, రంగిశెట్టి నాగేశ్వరరావు, గణేషుల సురేష్, తహసీల్దార్ కే శ్రీనివాస్, ఎంపీడీవో పీ మల్లీశ్వరీ, ఏడీఏ జి.వెంకటమణి, ఏవో బి. వేణుమాధవ్ పాల్గొన్నారు.

**కాకరవాడలో....**

కాకరవాడలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి నీట మునిగిన పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. తడిచిన, రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. పార్టీ నాయకులు శీలం రామకృష్ణ, కాగిత రామారావు, అల్లాభక్షు, దివి సతీష్, మరీదు నాగరాజు పాల్గొన్నారు.

### నేడు జాతీయ లోక్ అదాలత్

**కైకలూరు:** జాతీయ లోక్ అదాలత్ కైకలూరు కోర్టు ఆవరణలో శనివారం ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తామని కైకలూరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జి వీవీఎస్‌వీ లక్ష్మి శుక్రవారం చెప్పారు. కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడం ఉత్తమని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

### పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి

**మొవ్వ:** మిచాంగ్ తుపాను గ్రామాలను అతలాకుతలం అయిన నేపథ్యంలో పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్యంపై దృష్టి సారించి అంటువ్యాధులు ప్రబల కుండా చర్యలు చేపట్టాలని మొవ్వ ఎంపీడీవో జి.సుధాప్రవీణ్ సూచించారు. మొవ్వ ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ, సచివాలయ కార్యదర్శులకు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్‌డీ వీర్ల సీతారామరాజు మాట్లాడుతూ గ్రామాల్లో పల్లపు ప్రాంతాల్లో నీటిని తొలగించాలని, బ్లీచింగ్ చల్లి గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు. తాగునీటి ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేయాలని సూచించారు.

### సమానత్వంపై అవగాహన ర్యాలీ

**మండవల్లి:** మండలంలోని గ్రామాల్లో లింగ వివక్ష, బాల్య వివాహాలపై మహిళలు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీఓ సీకే వెంకటరమణ, హౌసింగ్ ఏఈ శేఖర్, సర్పంచ్ మెండా ఝాన్సీ, తహసీల్దార్ కే రాజ్‌కుమార్, ఈఓపీఆర్డీ ఎ. ఆనందబాబు, ఏపీఎం జి.రాజశ్రీ, సీసీ, వీఓఏలు పాల్గొన్నారు.

## ముఖ మండపం పునర్నిర్మాణానికి శంకుస్థాపన

**కలిదిండి:** కోరుకొల్లులోని పార్వతి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి ముఖ మండపం పునర్నిర్మాణం పనులకు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యేకు ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు, ధర్మకర్త చన్నంశెట్టి శ్రీనివాస్ సాదర స్వాగతం పలికారు. ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ స్వామి ఆశీస్సులు నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడు ఉండాలన్నారు. ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వామి ముఖ మండపం పునర్నినిర్మాణం అంచనా విలువ రూ.30 లక్షలని తెలిపారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీలు కూసంపూడి కనక దుర్గారాణి, కట్టా నాగలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు తిరుమాని రమేష్, ఏఎంసీ అధ్యక్షుడు పాము రవికుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు చన్నంశె ట్టి సోమేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు వడ్లాని పార్థసారథి, మసిముక్కుల వెంకటేశ్వరరావు, బసవాని వెంకటరాజు, మామిడిశెట్టి శివన్నారాయణ, వట్టూరి శ్రీనివాసరావు, చన్నంశెట్టి మురళి, చందన సతీష్, చన్నంశెట్టి కృష్ణ కుమారి, గంగుల పాండురంగారావు, పాల్గొన్నారు.



శంకుస్థాపన కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

**కైకలూరు ఏఎంసీ చైర్మన్‌గా వీర్రాజు**

**కైకలూరు:** స్థానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మండవల్లికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు చేబోయిన వీర్రాజును ఖరారు చేశామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) శుక్రవారం చెప్పారు. కై కలూరులో ఎమ్మెల్యే నివాసం వద్ద వీర్రాజు ఎమ్మెల్యేను కలిశారు. త్వరలో కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు వీర్రాజు చెప్పారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మనబోయిన గోకర్ణయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల పరిశీలన

**మండవల్లి:** మండవల్లిలోని అంగన్‌వాడీ సెంటర్లలో పారిశుద్ధ్య పనులను సర్పంచ్ మెండా ఝాన్సీ శుక్రవారం పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా అంగన్‌వాడీ కేంద్రాల వద్ద వర్షం నీరు నిలిచి బురదగా ఉంది. దీంతో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా పారిశుద్ధ్య పనులు చేయించినట్లు సర్పంచ్ తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకుడు మెండా సురేష్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో దీపాలంకరణ



**పామర్రు:** స్థానిక సోమేశ్వరస్వామి ఆలయంలో కార్తిక మాసం ఏకాదశి సందర్భంగా భక్తుల సహకారంతో సహస్ర దీపాలంకరణ కార్యక్రమం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని ప్రాంగణంలో భక్తులు జనార్ధనరావు దంపతుల ఆధ్వర్యంలో దీపాలంకరణ కార్యక్రమం జరిగింది. శివలింగాకారంలో, స్వస్తిక్, పద్మం, చక్రం, శంఖువు తదితర ఆకారాల్లో దీపాలను వెలిగించి దీపపు పూజలు చేశారు. ఆలయ అర్చకులు భీష్మ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు.

## మెలకువలు పాటిస్తే నష్టం తగ్గించుకోవచ్చు



పామర్రులో వరి పంట పొలాలను పరిశీలిస్తున్న శాస్త్ర వేత్త విజయభాస్కరరెడ్డి తదితరులు



పెరికెగూడెంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తల బృందం

**పామర్రు:** తుపాను ప్రభావంతో నష్ట పోయిన రైతులు కొన్ని మెలకువలు పాటిస్తే పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చని ఉయ్యూరు ఎస్ఆర్ఎస్‌శాస్త్రవేత్త విజయభాస్కరరెడ్డి తెలిపారు. మండలంలోని పామర్రు, జుఝవరం గ్రామాల్లో వర్షాల ప్రభావంతో నీట మునిగిన వరి పొలాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోత కోసిన పనలలో నీరు నిల్వ ఉంటే త్వరితగతిన వాటిని బయటకు తొలగించాలన్నారు. నిలువ మీద ఉన్న పంటలో నీటిని కూడా తోడించాలన్నారు. నీరు మొత్తం పోయిన తర్వాత వరి గింజకు మొలకలు రాకుండా ఒక లీటరు నీటికి 50 గ్రాముల కల్లు ఉప్పుని కలిపి వరి పనలపై పిచికారీ చేయించాలని అన్నారు. దీనివల్ల ధాన్యం రంగుమారకుండా ఉంటుందన్నారు. శాస్త్రవేత్త శైలజ రాణి మాట్లాడుతూ వరి పంట పూర్తిగా ఆరిన తర్వాత మాత్రమే మరలా కోతలను ప్రారంభించాలని తెలిపారు. పొలాల్లో నీరు పంటబోదెలలోకి తరలించేలా దారులు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలోపామర్రు మండల ఆర్బీకే అధ్యక్షుడు ఆరుమళ్లశ్రీనాథ్‌రెడ్డి, పామర్రు ఏడీఏ స్వర్ణలత, ఏవో శివనాగరాణి, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

**శాస్త్రవేత్తల పరిశీలన**

**మండవల్లి:** ఇటీవల కురిసిన వర్షాలకు కానుకొల్లు, లింగాల, పెరికెగూడెంలో దెబ్బతిన్న వరి పొలాలను శాస్త్రవేత్తల బృందం శుక్రవారం పరిశీలించింది. ఈ సందర్భంగా పంట రక్షణకు రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఏడీఏ జి.వెంకటమణి మాట్లాడుతూ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల ద్వారా మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ టి.సుజాత, ప్రధాన శాస్త్రవేత్త కె. ఫణికుమార్, వ్యవసాయ పరిశోధనా స్థానం విజయ్‌రాయ్ ప్రధాన శాస్త్రవేత్త ఎస్. చాముండేశ్వరి, సైంటిస్ట్ నాగేంద్రబాబు, ఎంఏవో షేక్ జరీనా పొలాలను పరిశీలించారు. వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

**కైకలూరు:** మిచాంగ్ తుపాను ప్రభావంతో కోత కోసి పొలంలో తడిసిన పనలపై 5 శాతం ఉప్పు ద్రావణం చల్లాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. రాచపట్నం, గోపవరం గ్రామాల్లో ఏలూరు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు సుజాత, ఫణికుమార్, నాగేంద్రబాబు, చాముండేశ్వరి శుక్రవారం పరిశీలించారు. క్వింటా ధాన్యానికి ఒక కేజీ ఉప్పు, 20 కిలోల పొడి ఊక కలిపి ధాన్యం పోగు పెట్టాలన్నారు. ఎంఏవో ఆర్. దివ్య, వీఏఏ ధర్మతేజ పాల్గొన్నారు.

## పాముకాటుతో వృద్ధుడు మృతి

**గుడివాడ టౌన్(నందివాడ):** పాముకాటుకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన నందివాడ మండలం ఇలపర్రు గ్రామంలో గురువారం రాత్రి జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గొంగ్లమూడి వెంకటేశ్వరరావు (80) తన ఇంటి సమీపంలోని చర్చి అరుగుమీద కూర్చుని ఉండగా గుర్తించలేని పాము కాటు వేసింది. దీంతో వెంకటేశ్వరరావును హుటాహుటిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలోనే వెంకటేశ్వరరావు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. వెంకటేశ్వరరావుకు ఇరువురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు.



వెంకటేశ్వరరావు మృతదేహం

# సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే డీఎన్నార్



గుడివాడ పదో వార్డులో పథకాల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



వదర్లపాడులో సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే డీఎన్నార్

**కైకలూరు:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. వదర్లపాడులో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముందుగా రూ.44 లక్షల నిధులతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాల బోర్డు, పార్టీ జెండాను ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో రూ.18 కోట్లతో ప్రత్యక్షంగా, పరోక్షంగా అభివృద్ధి పనులు పూర్తయ్యాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ వడుపు నాగలక్ష్మీదేవి, ఎంపీటీసీ సభ్యురాలు ఘంటసాల కనకరత్నం, పీఏసీఎస్ అధ్యక్షురాలు వీరగాని నాగమణి, ఉపసర్పంచ్ వెనిగర్ల నాగరాజు, ఎస్సీ,ఎస్టీ సెల్ విజిలెన్స్ మోనిటరింగ్ సభ్యులు కూనవరపు సతీష్, సర్పంచుల సంఘ మండలాధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, నాయకులు సయ్యపురాజు గుర్రాజు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ వడుపు ఏసుబాబు, ఘంటసాల సురేష్, పెరుగు నాగరాజు, వెంకటేశ్వరరావు, గ్రంథం శ్రీను, గణేషు, నాగబాబు, పంచాయతి కార్యదర్శులు శివన్నారాయణ, రవికిరణ్, సచివాలయం సిబ్బంది, ఆశావర్కర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

**సంక్షేమం కావాలంటే..**

**ముదినేపల్లి రూరల్:** ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగేందుకు, రాష్ట్రాభివృద్ధికి సుదీర్ఘకాలం జగనన్నే ముఖ్యమంత్రిగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని వాడవల్లిలో 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. తొలుత గ్రామంలో పార్టీ జెండా దిమ్మె వద్ద పతాకాన్ని, సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ సుధాబత్తుల పద్మావతి, ఎంపీటీసీ సభ్యురాలు దూసనపూడి లక్ష్మీకుమారి, తహసీల్దార్ కే శ్రీనివాస్, ఎంపీడీవో పీ మల్లీశ్వరి పాల్గొన్నారు.



చింతపాడులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పెద్దిరెడ్డి

**మండవల్లి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము) అన్నారు. మండలంలోని చింతపాడులో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఎంపీపీ పెద్దిరెడ్డి సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ ఘంటసాల భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ జయమంగళ లక్ష్మి, బలే నాగరాజు, మెండా సురేష్, ఎంపీడీఓ సీకే వెంకటరమణ, కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ టౌన్:** గుడివాడ పట్టణం 10వ వార్డు సచివాలయం వద్ద 'ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వైఎస్ జగన్ మోహనరెడ్డి నాలుగున్నర ఏళ్ల పాలనలో ఆ వార్డు ప్రజలకు చేసిన ఉపకారాలను ప్రజలకు వివరించారు. నాయకులు మాట్లాడుతూ వార్డులోని 2,964 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగా రూ.9 కోట్ల 87 లక్షల 16 వేల 784, 1,354 మంది లబ్ధిదారులకు పరోక్షంగా రూ.4 కోట్ల 89 లక్షల 3 వేల 47, మొత్తం రూ.14 కోట్ల 76 లక్షల 19 వేల 831 లబ్ది చేకూర్చారన్నారు. అందుకే ప్రజలు జగనన్న పాలన మళ్లీ కోరుకుంటున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మలిరెడ్డి రవి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఉపాధ్యక్షుడు అలిబేగ్, పార్టీ నాయకులు దుడ్డు చిన్నా, అబ్దుల్‌బారి, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు నాయ్యం చేస్తాం



**పెదపారుపడి:** తుపాన్ కారణంగా దెబ్బతిన్న వరి పంట సాగు చేసిన ప్రతి రైతుకు ప్రభుత్వం నాయ్యం చేస్తుంది ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ గోగం సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. పాములపాడు సర్పంచ్ ప్రత్తిపాటి హర్షవర్ధన్ ధాన్యం రైస్ మిల్లులకు తరలించాటానికి లారీలు ఇవ్వటానికి ఆర్‌బీకే కేంద్రం చెప్పినా కనీస సమాదానం రావటం లేదని, దీంతో ధాన్యం మొత్తం రాసులుగా రోడ్ల వెంట ఉన్నాయని చెప్పారు. స్పందించిన ఎమ్మెల్యే వ్యవసాయాధికారి ఆంజనేయులు జవాబు చెప్పాలని కోరారు. దీంతో పొంతన లేని సమాధానం చెప్పటంతో ఎమ్మెల్యే అగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం తరలించాటానికి ఎన్ని లారీలు అవసరమని అడగ్గా 30 లారీలన్నారు. ఇప్పటి వరకు ఎన్నిలారీలు పంపించారనగా ఆరు లారీని చెప్పటంతో ఎమ్మెల్యే అగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దార్ వి.నాగభూషణంను వెంటనే లారీలను పంపించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చేందుకు రెండు రోజుల్లో వివరాలు నమోదు చేస్తుందన్నారు. పామర్రు మార్కెట్ యార్డు చైర్మన్ తుమ్మల ఉషారాణి, ఎంపీపీ గోగం సురేష్, వైస్ ఎంపీపీ పానుగుమాటి రజిని, ఎంపీటీసీలు చిగురుపాటి అశోక్‌కుమారి, చదలవాడ పద్మజ, జాజుల శ్రీనివాసరావు, ఎంపీడీవో సీతామహాలక్ష్మి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.